ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.07.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. పేదరికంపై పోరాటం తమ ప్రభుత్వ ప్రధాన అజెండాగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
2. రాష్ట్రంలో సత్ప్రవర్తన కలిగిన 213 మంది ఖైదీలను ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది.
3. పర్యాటక కేంద్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్ది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పర్యాటక విధాన ముసాయిదా రూపొందించినట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. రైతు భరోస పథకంపై మళ్లీ ఉప సంఘాన్ని నియమించి, ప్రభుత్వం మరో దాటవేత ఎత్తుగడ వేసిందని బి.జె.పి. ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

RS-PM ADDRESS

కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద రాజ్యాంగ విరుద్ధ పార్టీయనీ ప్రధానమంత్రి నరేంద్రమోది దుయ్యపట్టారు. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ఈరోజు ఆయన ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎస్.సి, ఎస్.టి, ఓ.బి.సి వ్యతిరేక వైఖరితో వుందని ఆరోపించారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను, అలాగే ప్రస్తుత ద్రౌపది ముర్మును కాంగ్రెస్ పార్టీ అవమానించిందని అన్నారు. రాజ్యాంగం కేవలం అధికరణాల సంకలనం మాత్రమే కాదని, ఆ గ్రంథం స్ఫూర్తి, నిర్దేశాలు ప్రభుత్వానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని వ్యతిరేకించిన వారిని దుయ్యపడుతూ నరేంద్రమోది... ఆ దినోత్సవం ప్రజా మహోత్సవ్ అని అన్నారు. ఎన్.డి.ఏ పట్ల విశ్వాసంతో ప్రజలు మూడో సారి పట్టం కట్టారని, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని అన్నారు. ఎన్.డి.ఏ ప్రభుత్వ దార్శనికత గురించి నరేంద్రమోది మాట్లాడుతూ... పేదరిక నిర్మూలన ప్రభుత్వ ప్రధాన అజెండాగా ఉందని అన్నారు. సంక్షేమ పథకాల మరింత విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. నిన్న హత్రాస్ సత్సంగ దుర్ఘటనలో హతులైన వారికి రాజ్యసభ సంతాపం తెలిపింది. ఈ ఘటనలో అనేకమంది చనిపోవడం, గాయపడటం బాధాకరమని, దురదుష్టకరమని సభాధ్యక్షుడు జగదీప్ ధన్కడ్ అన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ఒక చట్టం తీసుకురావాలని ప్రతిపక్ష సభ్యుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. కాగా, సభ రాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఆమోదించింది. అనంతరం సభ నిర్వదికంగా వాయిదా పడింది.

NSD

RELEASED

ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడంతో రాష్ట్రంలో వివిధ జైళ్లల్లో వున్న 213 మంది ఖైదీలు విడుదలయ్యారు. సత్ప్రవర్తన చూపిన ఈ 213 మంది ఖైదీల్లో 35 మంది మహిళలున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసుకున్న మేరకు

ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీరిలో 61 మంది చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి, 27 మంది చెంచల్ గూడ, 20 మంది వరంగల్ సెంట్రల్ జైల్, 31 మంది చర్లపల్లి ఖైదీల వ్యవసాయ కాలని, మరో 35 మంది హైదరాబాద్ లోని ప్రత్యేక మహిళా కారాగారం నుంచి విడుదలయ్యారు. వీరికి పునరావాస కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కారాగారాల శాఖ  ముగ్గురు మహిళలతో సహా, 70 మంది ఖైదీలకు మై నేషన్ ఫ్యూయల్ స్టేషన్ అనే పెట్రోల్ బంకుల్లో ఉద్యోగాలు, మరో 8 మందికి కుట్టు మిషన్లు అందించి, జీవనోపాధి కల్పిస్తుంది.

PN

పర్యాటకం

పర్యాటక కేంద్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్ది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు  కల్పించడమే లక్ష్యంగా  నూతన పర్యాటక విధాన ముసాయిదా రూపొందించినట్లు  పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈరోజు సచివాలయంలో  పర్యాటక రంగ అభివృద్ధి శాఖ బలోపేతంపై మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గడిచిన పదేళ్లలో పర్యాటక శాఖ ఉన్నదనే విషయం మరిచిపోయామని, పర్యాటక రంగ అభివృద్ధికి ఓ విధానం  అంటు లేకుండా పోయిందని అన్నారు. పర్యాటక రంగం అస్తవ్యస్తమైందని చెబుతూ, తారామతి బరాదరి, హరిత హోటల్స్ నిర్వహణ అధ్వానంగా తయారైందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పర్యాటకాన్ని  అభివృద్ధి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ..  పర్యాటక రంగానికి అధిక ప్రాధ్యనతను ఇస్తుందని, ఎకో టూరిజం  , టెంపుల్, మెడికల్ టూరిజంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు కూడా కృష్ణారావు చెప్పారు.

PN

DY CHIEF MINISTER

త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పంట రుణాల మాఫీని

త్వరలో అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైతు భరోసా ఇస్తామని చెప్పారు.

MSL

CM MEETING – STATES

తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం హైదరాబాద్ లో ఈ నెల 6న జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఏర్పాట్లను సమీక్షించారు. హైదరాబాద్ లోని జ్యోతి బా ఫూలే ప్రజాభవన్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించాలని నిర్ణయించటంతో, అందుకు తగిన ఏర్పాట్ల పై వీరు సమీక్షించారు. మంత్రులు D శ్రీధర బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న అంశాలను చర్చించి పరిష్కరించుకునేందుకు సమావేశం కావాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి N. చంద్రబాబు నాయుడు ప్రతిపాదించగా, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి అంగీకారం తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లనూ కట్టు దిట్టం చేస్తున్నారు.

NSD

EXGRATIA

రాష్ట్రంలో వస్త్ర రంగం సంక్షోభంలో వుందని, చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు కోరారు. రాజన్న సిరిసిల్లలో ఒక నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తారక రామారావు... ప్రభుత్వ సహాయం లేక నేతన్నల ఆదాయం పడిపోయిందన్నారు. బాధితుని కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని బి.ఆర్.ఎస్ నేత ప్రభుత్వాన్ని కోరారు.

MSL

KESAVA RAO

సీనియర్ రాజకీయ నేత, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరరావు ఈరోజు ఢిల్లీలో ఏ.ఐ.సి.సి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలియజేశాయి.

PN

BNS

హుజూరాబాద్ బి.ఆర్.ఎస్ - ఎమ్.ఎల్.ఏ కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. ఒక ఎమ్.ఎల్.ఏ పై భారత న్యాయ సంహిత కొత్త చట్టం కింద రాష్ట్రంలో నమోదైన మొదటి కేసు ఇదే. నిన్న జిల్లా పరిషత్ సమావేశంలో కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై జిల్లా పరిషత్ సిఈఓ చేసిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. జిల్లా కలెక్టర్ ప్రమీలా సత్పతి సమావేశం నుంచి వెళుతున్నప్పుడు, ఆమెను అడ్డగించి కౌశిక్ రెడ్డి నిరసనలు తెలిపారని ఆ ఫిర్యాదులో వ్రాశారు. ఈ పరిణామంపై సిద్ధిపేట ఎమ్.ఎల్.ఏ హరీష్ రావు స్పందిస్తూ... కౌశిక్ రెడ్డిపై కేసును ఖండించారు. ప్రజల కోసం తాము పోరాడుతూనే వుంటామని హరీష్ రావు అన్నారు.

DESK

ADD BNS

కౌశిక్ రెడ్డిపై కేసు పెట్టడాన్ని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు కూడా తీవ్రంగా వ్యతిరేకంచారు. జిల్లా పరిషత్ సమావేశంలో తన గళం వినిపించినందుకు ఆయనపై ఉద్దేశపూర్వకంగా ఈ కేసు పెట్టారని విమర్శించారు. బి.ఆర్.ఎస్ ప్రతినిధుల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందని తారక రామారావు ఆరోపించారు.

SHANKAR

BJP

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం అమలును జాప్యం చేస్తున్నారని బిజెపి విమర్శించింది. హైదరాబాద్ లో మీడియా సమావేశంలో బిజెపి ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... రైతు భరోసా, పంట రుణాల మాఫీ తదితర పథకాలతో పాటు ప్రధాన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని, రైతు భరోస పథకంపై మళ్లీ ఉప సంఘాన్ని నియమించి, ప్రభుత్వం మరో దాటవేత ఎత్తుగడ వేసిందని రఘునందన్ రావు విమర్శించారు.

MSL

AP-CM

రాజధాని అమరావతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈరోజు శ్వేతపత్రం విడుదల చేశారు. తాను ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం అమరావతిని నిర్మించాలని తలపెడితే, గత ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ధ్వంసం చేశారని విమర్శించారు. అవకాశాలు లేక విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ విడిచి వెళ్ళిపోతున్నారని చంద్రబాబునాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ శ్రేణి రాజధాని కావల్సిన అమరావతి, గత ప్రభుత్వం కారణంగా శిధిలంగా మారిందని చంద్రబాబునాయుడు విమర్శించారు.

DESK

CP

హైదరాబాద్ బంజాహిల్స్ లోని తెలంగాణ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కేంద్ర శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. బోనాలు పండుగ, మొహరం నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...

హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు కాపాడేందుకు నిరంతర సహకారం అవసరమని అన్నారు. పోలీస్ అధికారులతో కమిటీ సభ్యులు తరచుగా సంప్రదింపులు జరుపుతూ, వివిధ సమస్యలు, అసాంఘిక శక్తుల సమాచారాన్ని పంచుకోవాలని సూచించారు.

PN

హన్మకొండ

బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బాల కార్మికులను వెట్టిచాకిరి నుండి విముక్తి చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 1వ తేది నుండి జులై 31వ తేది వరకు నిర్వహిస్తున్న 10వ విడత ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ హనుమకొండ లోని పోలీస్ కమిషనరేట్ లో ఈ రోజు ఆవిష్కరించారు.

పిటిసి హన్మకొండ

మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ పదవ విడత కార్యక్రమాన్ని ఈనెల 1 నుండి 31 వ తేదీ వరకు పటిష్టమైన ప్రణాళికతో అమలు చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తెలిపారు. అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పదో విడత ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని కలిపి ఒక బృందంగా నియమించడం జరిగిందని తెలిపారు.